
# శ్రీ మూలస్థానేశ్వర స్వామి ఆలయంలో ధ్వజారోహణ






**బ్యూరో రిపోర్టర్ నెల్లూరు పెన్ పవర్ ఫిబ్రవరి 22 :** నెల్లూరు నగరం మూలాపేటలోని శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి దేవ స్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా శనివారం ఉదయం ధ్వజారోహణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉభయకర్తలు కీ॥శే॥మాడిశెట్టి కోటయ్య, సుబ్బరత్నమ్మ జ్ఞాపకార్థం కుమారులు శ్రీ స్వామి అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ చేసి మంగళ వాయిద్యాల మధ్య ధ్వజస్తంభాన్ని దర్భతో చేసిన పవిత్ర దర్భాన్ని, వస్త్రాన్ని ధ్వజస్తంభానికి అలంకరించి ప్రత్యేక పూజలు చేసారు. దేవాలయ అర్చకులు, వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి దూపదీప నైవేద్యాన్ని సమర్పించి సకల దేవతలను ఆహ్వానిస్తూ దేవస్థాన అర్చకులు కార్యనిర్వహణాధికారి తదితరులు ధ్వజారోహణ, ధ్వజపటంతో ఆవిష్కరించి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టారు. తరువాత శ్రీ స్వామి అమ్మవార్లను ఉత్సవంగా పురవీధుల్లో ఊరేగించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి అమ్మవార్లు రాత్రి సింహవాహనంపై ఊరేగారు. ఈ వేడుకకు భక్తులు విశేషంగా తరలి వచ్చి స్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించడం జరిగినది అని ఆలయ అధికారులు తెలిపారు.

పెన్ పవర్
పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

# ముస్తాబవుతున్న ప్రభలు




## గ్రామాల్లో ప్రభల సంబరం

### చేదుకో కోటయ్యా అంటూ ఒకరోజు ముందు నుంచి ప్రభల తరలింపు

### ఒక్కో ప్రభ ఎత్తు 90 అడుగులుపైనే.. గ్రామాల్లో కోలాహలం

**భక్తులకు కోటయ్యస్వామి కొంగు బంగారం... మహాశివరాత్రి పర్వదినాన ప్రముఖ శైవక్షేత్రం కోటప్ప కొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి సన్నిధిలో తిరునాళ్ల అంగరంగ వైభవంగా జరగనుంది. చేదుకో కోటయ్య.. చేదుకో అంటూ హరహర నామం ప్రతిధ్వనిస్తు కోటప్పకొండకు ప్రభలు బయలుదేరనున్నాయి. మహాపర్వదినాన్ని పురస్కరించుకుని భారీ విద్యుత్ ప్రభలు కొలువు దీరనున్నాయి. కొండపై కొలువున్న కోటయ్య స్వామి కిందకు దిగి రావాలంటే కోటిన్నొక్క ప్రభ నిర్మించాలని స్థల పురాణం చెపుతోంది. ఈ నమ్మకంతో భక్తులు ప్రభలను నిర్మిస్తూ కొండకు తరలిస్తున్నారు.**

**చిలకలూరిపేట/కోటప్పకొండ కొండ, పెన్ పవర్ ఫిబ్రవరి 22 :** భక్తులకు కోటయ్యస్వామి కొంగు బంగారం... మహాశివరాత్రి పర్వది నాన ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి సన్నిధిలో తిరునాళ్ల అంగరంగ వైభవంగా జరుగును. మహిమాన్విత క్షేత్రంగా వెలుగొందు తున్న కోటప్పకొండ తిరునాళ్లలో భారీ విద్యుత్ ప్రభలు కొలువు దీరతాయి. తిరునాళ్లకు పల్లెల్లో పోటాపోటీగా ప్రభలను నిర్మిస్తారు. ఒక్కో ప్రభ 90 అడుగులకు పైగా ఎత్తులో రూపుదిద్దుకుంటోంది. సంస్కృతి, సంప్రదాయాలకు ఈ ప్రభలు అద్దం పడతాయి.

**నెల రోజుల ముందుగానే.. :** తిరునాళ్లకు నెలరోజుల ముందు నుంచే గ్రామాల్లో భారీ విద్యుత్ ప్రభల సందడి మొదలవు తుంది. ఊరంతా కలిసి కట్టుగా ప్రభ పనుల్లో పాల్గొంటారు.

ఈ ఏడాది తిరునాళ్లకు భారీ విద్యుత్ ప్రభలు తరలి వస్తున్నాయి. ఒక్కో ప్రభ నిర్మాణ వ్యయం రూ.30 నుంచి రూ.35 లక్షల వరకు ఉంటుంది. గతంలో ఎడ్లతో ప్రభ ను తరలించేవారు. నేడు ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. ప్రభ పగ్గాలు పట్టేందుకు వందలాది మంది పాల్గొంటారు. రథం ఇరుసు విరిగితే వెంటనే తయారు చేసేందుకు సంబంధిత పని వారు వెంట నడుస్తారు. రంగు రంగుల లైట్లు, వీటిని వెలిగించే విధానం చూపరులను కట్టిపడేస్తుంది. ప్రభల నిర్మాణంలో గ్రామాలకు గ్రామాలు పోటీ పడతాయి. ఈ ప్రభలలో పోస కూర్పు ప్రభలు, మండపాల ప్రభలు, టిక్కీల ప్రభలు, విద్యుత్ ప్రభలు, బాల ప్రభలు ఇలా వివిధ రకాలుగా ఉంటాయి. సాధారణ ప్రభలు అధిక సంఖ్యలో కొండకు తరలి వస్తాయి. ప్రభలపై తిరునాళ్లలో సంగీత విభావరి, నృత్యాలు నిర్వహిస్తారు. నరసరావు పేట మండలం లోని గురవాయపాలెం, ఉప్పలపాడు, కాకాని గ్రామాల నుంచి భారీ విద్యుత్ ప్రభలు కొండకు తరలివస్తున్నాయి.

**ఈ ప్రభలదే ప్రత్యేకత.. :** చిలకలూరిపేట, కోటప్పకొండ తిరుణాళ్లలో చిలకలూరిపేట ప్రాంత ప్రభలకు ప్రత్యేకత ఉంది. కావూరు, అప్పాపురం, అమీన్‌సాహెబ్‌పాలెం, గోవిందాపురం, కమ్మవారిపాలెం, యడవల్లి, మద్దిరాల, బొప్పూడి, పురుషోత్తమపట్నం గ్రామాలలో రెండు రోజుల ముందే పూర్తిచేసి ప్రభలను ఠీవీగా నిలుపుతారు. చేదుకో కోటయ్య అంటూ శివరాత్రి నాడు బయలుదేరనున్నాయి. పురుషోత్తమపట్నం నుంచి ఈ ఏడాది విడదల తరువాయి 4లో..




# అభివృద్ధి పనులకు అధికారులు సహకరించాలి

- పార్టీలకు అతీతంగా ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలి
- గృహ నిర్మాణ ప్రగతి అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే

**కావలి పెన్ పవర్ ఫిబ్రవరి 22 :** కావలి నియోజక వర్గంలో పార్టీలు చూడకుండా అర్హత ఉన్న ప్రతి పేద వాడిని గుర్తించి వారికి ఇల్లును మంజూరు చేయాలని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం సమావేశ మందిరంలో ఆర్డీవో వంశీకృష్ణతో కలిసి గృహ నిర్మాణ ప్రగతిపై అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి సొంతిల్లు కట్టించి ఇవ్వాలని సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు గృహ నిర్మాణ ప్రగతి పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో జగనన్న కాలనీ పేరుతో వైసిపి నాయకులు ఎన్నో అవినీతి అరాచకాలకు పాల్పడి అర్హత ఉన్న నిజమైన పేదవాడికి సొంతిల్లు లేకుండా మోసం చేశారన్నారు.

మన ప్రభు త్వంలో అర్హత ఉన్న ప్రతి పేద వాడిని గుర్తించి కుల మతాలు పార్టీలు చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లును మంజూరు చేయాలని ఆయన కోరారు.. ఐలవ్ కావలి.. నేను కావలిని ప్రేమిస్తున్నాను.. ప్రతి ఒక్క అధికారి కావలి ప్రేమించాలని, కావలి నియోజకవర్గ అభివృద్ధిలో అధికారులు కీలక పాత్ర పోషించాలని,గృహ నిర్మాణంలో పేద ప్రజలకు అధికారులు తమ వంతు సహకరించాలని కావలి ప్రజల సమస్య లైన సీసీరోడ్లు, తాగునీరు,మురుగు కాలువలు,వీధిలైట్ల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అధికారులు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలతో సమావేశమై సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రతి ఉద్యోగి కూడా పేదవాళ్లను ప్రేమించి పేదలకు కావాల్సిన అవసరాలను తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వ ఉద్యోగులపై ఉందన్నారు.

మనందరం కలిసి కావలి ప్రజలను కాపు కాసుకుందామన్నారు. ఈ ఐదేళ్లలో నేను ఎలా పరిపాలించానో నా క్యారెక్టర్ ఏమిటో రాబోయే ఎన్నికల్లో రెండోసారి నన్ను గెలిపించినప్పుడే నా క్యారెక్టర్ ఏంటో నాకు అర్థం అవుతుందన్నారు. కావలిలో అవినీతి రహిత పరిపాలనను అందించడమే నా లక్ష్యం అన్నారు..నివాస స్థలానికి, ఇల్లు నిర్మాణానికి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి స్థలం ఇల్లు వచ్చేలా అధికారులు తమ నాయకుల సహకారంతో పేదవాడికి మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీవో వంశీకృష్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, ఎమ్మార్వో పి శ్రావణ్ కుమార్, డిఎల్‌డిఓ విజయ్ కుమార్, హౌసింగ్ ఈఈ ఎస్,మాధవరావు, కావలి టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, కావలి రూరల్ మండలం అధ్యక్షుడు ఆవుల రామకృష్ణ, కావలి నియోజకవర్గం అన్ని మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ ఘటిక సిద్దేశ్వరాలయ ముఖ ద్వారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కాకర్ల



**ఉదయగిరి పెన్ పవర్, ఫిబ్రవరి 22 :** సీతారాంపురం మండలం పోలం గారి పల్లి గ్రామ సమీపంలోని శ్రీ ఘటిక సిద్దేశ్వరాలయం వెళ్లే రహదారికి సుమారు 30 లక్షల రూపాయల వ్యయంతో అతి సుందరంగా అన్ని హంగులతో శ్రీ కోమర శెట్టి వెంకట సుబ్బారావు శుభ రత్నమ్మ దంపతులచే నిర్మించిన శ్రీశ్రీశ్రీ ఘటిక సిద్దేశ్వరాలయ ముఖద్వారాన్ని శనివారం ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా భారీ ఎత్తున బాణా సంచాలు పేల్చి పూల వర్షం కురిపిస్తూ పురోహితులు, స్థానిక నాయకులు ముఖద్వారా నిర్మాణ దాతలు ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి ఘన స్వాగతం పలికారు. అనంతరం అత్యంత భక్తి శ్రద్ధలుతో పురోహితుల మంత్రోచ్ఛరణల నడుమ కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కటింగ్ చేసి ముఖ ద్వారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ ద్వారం మహా అద్భుతంగా నిర్మించారని, ఈ రహదారికి శోభ ఉట్టిపడుతుందన్నారు. భక్తి భావంతో ఇటువంటి కార్యక్రమాలు చేసే వారికి వెన్నుదన్నుల ఉంటానని తెలిపారు. శ్రీ ఇష్ట కామేశ్వరి ఘటిక సిద్దేశ్వర సమేత స్వామి వారి ఆలయానికి వెళ్లేందుకు భక్తులు కూడా రహదారి తప్పకుండా సౌకర్యవంతంగా ఉంటుంద న్నారు. శ్రీ ఘటిక సిద్దేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిలో ముఖ ద్వార నిర్మాణం మొదటి మెట్టు అన్నారు. ఈ ప్రాంతాన్ని, ఉదయగిరి కోటతో కలిపి పర్యాటక రంగంగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలో 22 వాటర్ ప్లాంట్లను త్వరలో ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఏ గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. దాతలను వారి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా ప్రశంసించారు. అనంతరం సీతారాంపురం మండలం లోని పలు గ్రామాల సమస్యలను నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సమస్యల పరిష్కారానికి మార్గాలను తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ పొన్ను బోయిన చంచల బాబు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, మండల కన్వీనర్ కప్పు ప్రభాకర్ రాజు మాజీ జెడ్పిటిసి సభ్యులు కలివేల జ్యోతి ఎడమ ప్రవీణ్ కుమార్ ముత్తం శెట్టి చెన్నకేశవలు వెంగళ శెట్టి వెంకటేశ్వర్లు సంగారెడ్డి జాషువా ఇశ్రాయిల్ రఘురామయ్య ముత్తూరు వెంకటసుబ్బయ్య ఆదయ్య వికాస్ బాబు ఆలూరి శ్రీనివాసులు, రామచంద్రయ్య, వింజమూరు నాయకులు గణపం సుదర్శన్ రెడ్డి వనిపెంట సుబ్బారెడ్డి పాములపాటి మాల్యాద్రి ఉన్నారు.



# మోడల్ స్కూల్‌కి ఎంపికైన జడ్పీ బాయ్స్ హైస్కూల్



**కావలి పెన్ పవర్, ఫిబ్రవరి 22 :** నెల్లూరు జిల్లాలో నాలుగు పాఠశాలలు మోడల్ స్కూల్‌కి ఎంపిక కావడంతో అందులో భాగంగా శనివారం ఎస్ఎస్‌సి ఏపీ సి వెంకటసుబ్బయ్య జడ్పీ బాయ్స్ హైస్కూల్ ను మండల విద్యాశాఖ అధికారి బంది గోవిందయ్యతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన జిల్లాలో నాలుగు మోడల్ స్కూల్‌ను ఎంపిక చేయడం జరిగిందన్నారు. వాటిలో పొదలకూరు మండలం మహమ్మదాపురం, అల్లూరు మండలం ఇసుకపల్లి, ముత్తుకూరు, కావలిలో జెడ్పి బాయ్స్ హైస్కూల్ ఎంపికైనట్లు వెల్లడించారు. అందులో భాగంగానే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జెడ్పి హైస్కూల్ ను పరిశీలించి అనంతరం హెడ్మాస్టర్ తో మాట్లాడి మొత్తం ల్యాండ్ డాక్యుమెంట్స్ ను పరిశీలించామని వీటన్నిటిని జిల్లా కలెక్టర్‌కి అందజేస్తామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ముందుకు వెళ్తామని సూచించారు. జ్ఞాన జ్యోతి శిక్షణ కేంద్రాలు పరిశీలన అనంతరం జడ్పీ బాయ్స్, గర్ల్స్ హైస్కూల్లో అంగన్వాడి కార్యకర్తలకు ఇస్తున్న జ్ఞాన జ్యోతి శిక్షణ కేంద్రాలను పరిశీలించారు. ఈ జ్ఞాన జ్యోతి తరువాయి 4లో..

# టెన్త్ క్లాస్ పబ్లిక్ పరీక్షలను విజయవంతంగా నిర్వహిస్తాం : డిఈఓ

## టెన్త్ క్లాస్ పరీక్షలపై చీఫ్, డిపార్ట్మెంట్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం








**కావలి పెన్ పవర్ ఫిబ్రవరి 22 :** కావలి పట్టణంలోని శాంతి నగర్ లో ఉన్న శ్రీ చైతన్య స్కూల్ లో శనివారం టెన్త్ క్లాస్ పరీక్షలు సంబంధించి కావలి డివిజన్ పరిధిలోని చీఫ్ సూపర్నెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లకు కావలి మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెన్త్ క్లాస్ పరీక్షలు సందర్భంగా కావలి డివిజన్ పరిధిలోని చీఫ్ సూపర్నెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మన జిల్లాలో ఎంపిక చేయబడినటువంటి 174 సెంటర్లో టెన్త్ క్లాస్ పబ్లిక్ ఎగ్జామ్స్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ టెన్త్ క్లాస్ ఎగ్జామ్ కి సంబంధించి సుమారుగా 33,000 వేల మంది విద్యార్థి విద్యార్థులు మన జిల్లాలో రెగ్యులర్ ఎగ్జామ్స్ రాస్తున్నట్లు వెల్లడించారు. ఈ 174 సెంటర్లకు సంబంధించి 174 మంది చీఫ్‌లు 174 మంది డిపార్ట్మెంట్ ఆఫీసర్లుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా అత్యంత ప్రగడ్బందీగా అన్ని డిపార్ట్మెంట్ యొక్క సహకారంతోటి ఈ టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్‌ని దిగ్విజయంగా పూర్తి చేస్తామని ఆయన వెల్లడించారు. అందుకు సంబంధించి ఆల్ జిల్లా అధికారులతోటి సమీక్ష సమావేశాలు నిర్వహించామని అన్నారు. ఉచితంగా ఆర్టీసీ వాళ్ళు టెన్త్ క్లాస్ పరీక్షలు రాసే విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించినట్లు వెల్లడించారు. అలాగే ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వాళ్లు ఎగ్జామ్స్ టైం లో కరెంటుకు అంతరాయం చర్యలు చేపడతారని చెప్పారు. రెవిన్యూ మరియు పోలీస్ డిపార్ట్మెంట్ ని సంప్రదించామని పరీక్షలు జరిగే కేంద్రాల వద్ద పోలీస్ డిపార్ట్మెంట్ వారు 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఎగ్జామ్ సెంటర్ వద్ద వైద్య శాఖ వారు పూర్తిస్థాయిలో వైద్య సేవలు నిర్వహిస్తారన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మార్చిలో జరగబోయే టెన్త్ క్లాస్ తరువాయి 4లో..

# స్పెషల్ గ్రీవెన్స్‌లో పోటెత్తుతున్న అర్జీలు



- స్టేట్ లోనే సర్వేపల్లి టాప్
- వైసీపీ ఐదేళ్ల పాలనలో సర్వేపల్లిలో లెక్కకు మించి అరాచకాలు..
- నిండా సమస్యల్లో ప్రజలు

**బ్యూరో రిపోర్టర్ పెన్ పవర్ నెల్లూరు ఫిబ్రవరి 22 :** ముత్తుకూరు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్ సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడోసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత సర్వేపల్లి నియోజకవర్గంలో నాకు 2267 అర్జీలు వచ్చాయి అన్నారు. ప్రతి అర్జీని పీజీఆర్ఎస్ లో రిజిస్టర్ చేస్తున్నాం...సమస్యల పరిష్కార ప్రక్రియను సీఎం కార్యాలయం పర్యవేక్షిస్తోంది అని రాష్ట్రంలోనే అత్యధిక అర్జీలు, ఫిర్యాదులు సర్వేపల్లి నియోజకవర్గంలోనే వచ్చాయి. ఆ తర్వాతి స్థానంలో 1000 అర్జీలతో ఆత్మకూరు ఉందన్నారు. ముత్తుకూరు ప్రత్యేక గ్రీవెన్స్ తర్వాత సర్వేపల్లి ఎమ్మెల్యే లాగిన్ లో అర్జీల సంఖ్య 2500 దాటిపోతున్నాయి అని కలెక్టర్ తో పాటు అధికారులకు వచ్చిన అర్జీలతో కలుపుకుంటే సర్వేపల్లి నియోజకవర్గానికి సంబంధించి 5333 అర్జీలు వచ్చివున్నాయన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో భూసర్వే ప్రక్రియలో తప్పులతడకలు, పీఓటీతో పేరుతో దోపిడీ, జగనన్న కాలనీ పేరుతో అక్రమాలు, ఫ్రీహోల్డ్ పేరుతో మోసాలు.. వీటన్నింటి ఫలితంగా అర్జీలు, ఫిర్యాదులు కుప్పలు తెప్పలుగా వస్తున్నాయి అని ఐదేళ్ల వైసీపీ హయాంలో సర్వేపల్లి నియోజకవర్గంలో దుర్మార్గపు పాలన జరిగిందనేందుకు వేలాదిగా వస్తున్న ఈ అర్జీలే నిదర్శనం అన్నారు.

ఇళ్ల స్థలాలు లేవని వందలాది అర్జీలు వస్తున్నాయి..అప్పటి ఎమ్మెల్యే కాకాణి ప్రజాసమస్యలను గాలికొదిలి దోపిడీకి పరిమితమయ్యాడు అని ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు మంజూరు చేయడంతో పాటు అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు మంజూరు చేయబోతున్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పింఛన్ మంజూరుకు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచనలు చేసినట్లు తెలిపారు. 150 గజాల(18 అంకణాలు) ప్రభుత్వ స్థలంలో ఇంటి నిర్మాణం చేసుకున్న వారికి ఎలాంటి అభ్యంతరాలు లేకుండా జీఓ ఎంఎస్ 30 ప్రకారం తహసీల్దార్లే పట్టాలు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది అని 150 గజాల నుంచి 300 గజాలు(36 అంకణాలు) అయితే పట్టా మంజూరు అధికారాన్ని ఆర్డీఓకు ఇచ్చారు అని 300 నుంచి 500 గజాల స్థలం అయితే కలెక్టర్ పట్టా మంజూరు చేస్తారు అన్నారు. ముత్తుకూరు ప్రాంతంలో పారిశ్రామికీకరణ, జనాభా, కాలుష్యం పెరిగిన నేపథ్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సామాజిక ఆరోగ్య కేంద్రంగా మార్చేందుకు కృషి చేస్తున్నాం అని మత్స్య కళాశాలలో విద్యార్థులకు వసతుల కల్పనకు రూ.5.95 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు.



### అప్కాస్ రద్దును
# ప్రభుత్వం విరమించుకోవాలి



**కావలి రూరల్, పెన్ పవర్ ఫిబ్రవరి 22 :** రాష్ట్ర ప్రభుత్వం అప్కాస్ రద్దు చేయాలనే ఆలోచన విరమించుకోవాలని కోరుతూ సిఐటియు రాష్ట్ర పిలుపులో భాగంగా శనివారం పట్టణంలోని ఒకటి, నాలుగవ డివిజన్ మస్టర్ పాయింట్ల వద్ద మున్సిపల్ కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం గౌరవ అధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అప్కాస్‌ను రద్దు చేసి ప్రైవేట్ ఏజెన్సీలకు కార్మికులను అప్పజెప్పాలని చూస్తున్నదని ఈ విధానాన్నీ సిఐటియు వ్యతిరేకిస్తున్నదని ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా కార్మికులకు, ప్రజలకు ఎన్నో హామీలను ఇచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గెలిస్తే కార్మికులను పర్మినెంట్ చేస్తామని కార్మికులు భావించి ఓట్లు వేశారని అధికారంలోకి వచ్చిన తర్వాత పర్మినెంట్ చేయకపోగా ఉన్న అప్కాస్‌ను రద్దు చేస్తున్నామని చెప్పడంతో కార్మికులు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు దశల వారి పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కృష్ణ మోహన్ యూనియన్, నాయకులు తురక సీనయ్య, కె.బాబు, బిడదల మహేష్, ఒంగోలు రమేష్, ఎం.పోలయ్య, పరుసు చిన్నమ్మ, బేటు రాజ్యలక్ష్మి, జ్యోతితో పాటు కార్మికులు పాల్గొన్నారు.

### డిఆర్ విశ్వోదయ ఆధ్వర్యంలో
# పేదలకు నిత్యవసర వస్తువులు పంపిణీ

### పేద వృద్ధులను ఆదుకోవడం అభినందనీయం
### : ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ పద్మావతి



**కావలి పెన్ పవర్ ఫిబ్రవరి 22 :** డిఆర్ విశ్వోదయ సేవాసమితి ఆధ్వర్యంలో పట్టణంలోని వెంగళరావు నగర్‌లోని తమ కార్యాలయంలో 60 మంది నిరుపేద వృద్ధులకు 60 వేలు విలువ చేసే బియ్యం, నిత్యావసర సరుకులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ పి.పద్మావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యాదాత డి.ఆర్.పేరు మీద పేద వృద్ధులను ఆదుకుంటున్న వారి కుమారులు వినయ్ కుమార్ రెడ్డి, విద్యాధర్ కుమార్ రెడ్డి లకు అభినందనలు తెలిపారు. మంచి విద్యతోపాటు, సమాజానికి సేవ చేయడం గొప్ప విషయమని, ఈ కార్యక్రమంలో విద్యార్థులను కూడా భాగస్వాములను చేస్తూ వారికి కూడా సామాజిక స్పృహ, సేవాభావం నింపడం బహు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్ దొడ్లవినయ్ కుమార్ రెడ్డి, సేవాసమితి డైరెక్టర్ కూనం తాతిరెడ్డి , సభ్యులు నల్లూరు రామకృష్ణ, సతీష్ సింగ్, జవహర్ భారతి బి.యస్.సి నర్సింగ్ కాలేజ్ అధ్యాపకులు భాగ్యలక్ష్మి, మౌనిక గ్రేసి, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఏపీ మోడల్ స్కూల్‌లో
## ఆరవ తరగతి ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానం




**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఫిబ్రవరి 22 :** కనిగిరి నియోజకవర్గంలోని ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి పూర్తి చేసుకుని ఆరో తరగతి లోనికి అడుగు పెడుతున్న విద్యార్థుల కొరకు ఏపీ మోడల్ స్కూల్ దరఖాస్తుల కొరకు ఆహ్వానిస్తున్నట్లు కనిగిరి ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డా.పద్మావతి తులసి తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్‌లోని 164 ఆదర్శ పాఠశాలలో ప్రవేశాల కొరకు విద్య శాఖ కమిషనర్ విజయరామరాజు నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని, కనిగిరి నియోజకవర్గంలోని 6 మండలాల నందు ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి పూర్తి చేసుకుని ఆరో తరగతి లోనికి ప్రవేశించనున్న విద్యార్థుల కొరకు కనిగిరి ఏపీ మోడల్ స్కూల్ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థిని, విద్యార్థులు ఈనెల 25వ తేదీ నుండి ఆన్లైన్ ద్వారా చేసుకోవచ్చని ఓసి, బిసి విద్యార్థులు 150 రూపాయలు ఎస్సీ, ఎస్టి విద్యార్థులు 75 రూపాయలు ఆన్లైన్ రుసుం చెల్లించవలసి ఉంటుందని వెబ్‌సైట్ కొరకు www.csc.ap.gov.in లేదా www.apms.apcssను సందర్శించాలని ఆన్లైన్ దరఖాస్తు మార్చి 31 వరకు ఉంటుందని, ఏప్రిల్ 20న పరీక్షతోపాటు అదే రోజు ఫలితాలను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఏప్రిల్ 27వ తేదీ మెరిట్ లిస్ట్ ఆధారంగా ఎంపిక జరుగుతుందని ఏప్రిల్ 30న సర్టిఫికెట్ల పరిశీలన, అనంతరం జూన్ నెల విద్యా సంవత్సరం ప్రారంభంలో ఆరవ తరగతిలో విద్యార్థులకు ప్రవేశంతో పాటు బోధన ఉంటుందని ఆమె తెలిపారు.

## విద్యార్థులు చక్కగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

### - తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు ముల్లాకుద్దూస్



**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 22 :** విద్యార్థులు చక్కగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ముల్లా కుద్దూస్ కోరారు. శనివారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో యాన్యువల్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుద్దూస్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా ఉన్నత స్థానాలకు ఎదగడంతో పాటు తమ తల్లిదండ్రుల ఆశలు ఆశయాలను సఫలం చేయాలని సూచించారు. అనంతరం ముల్లా ముజీబ్, షేక్ నజీర్ భాషల జ్ఞాపకార్థంగా మహిళా కబాడీ క్రీడాకారులకు దేశం పార్టీ యువ నాయకులు ముల్లారబ్బానీ, ముల్లా పండుగౌస్ దుస్తులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కరిమున్ బీబీ, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

### - మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 22 :** కొండపి నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు ఇబ్బంది లేకుండా మంచినీరు సరఫరా చేయాలని సంబంధిత అధికారులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి ఆదేశించారు. శనివారం నాడు తూర్పునాయుడుపాలెం లోని క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గ గ్రామీణ నీటి సరఫరా అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రానున్న వేసవిలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా మంచినీరు అందించాలన్నారు. అందుకు తగిన ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో ఎంత నీరు అవసరం ఉంది, నీటి సరఫరాకు ఏమైనా సమస్యలున్నాయా అని సంబంధిత విషయాలను అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, అధికారులంతా బాధ్యతాయుతంగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## శ్రీ నారాయణస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష



**సియస్ పురం, పెన్ పవర్, ఫిబ్రవరి 22 :** సియస్ పురం మండలంలోని మిట్టపాలెం గ్రామంలో వెలసిన పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానంలో శ్రీ నారాయణ స్వామి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు, విలేకరులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో నరసింహ బాబు మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు అలాగే స్వామి వారికి భక్తిశ్రద్ధలతో అధిక సంఖ్యలో మహిళలు గండ దీపోత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు భక్తులకు త్రాగునీటి ఏర్పాటు, భక్తులు స్వామివారిని దర్శించుకొనుటకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాట్లు, ఆర్టీసీ బస్సులకు మరియు ప్రైవేట్ వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తుల కోసం భోజన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సీఐ భీమ్ నాయక్ మాట్లాడుతూ మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు వేలాదిమంది భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్న దృష్ట్యా తీసుకోవాల్సిన భద్రత ఏర్పాట్లను ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు వాహనదారులు పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలను నిలుపుదల చేసుకోవాలని తెలిపారు. అనంతరం కనిగిరి డిపో మేనేజర్ షహనా బేగం మాట్లాడుతూ ఈ సంవత్సరం మహాశివరాత్రి వేడుకలకు కనిగిరి డిపో నుండి 40 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు తెలిపారు. ప్రయాణికులందరూ ఆర్టీసీ బస్సులో ప్రయాణించాలని కోరారు ప్రయాణికులు ఎక్కువైనా ఎడల బస్సులను పెంచుతామని ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, దేవస్థాన ఈవో గిరిరాజు నరసింహ బాబు, సిఐ భీమ్ నాయక్, ఎస్సై ఆర్ సుమన్, కనిగిరి డిపో మేనేజర్ షహనా బేగం, కొమ్మినేని వెంకట్రావు, విద్యుత్ సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## బెల్లంకొండ విద్యాసంస్థలో క్యాంపస్ ఇంటర్వ్యూలు




**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 22 :** పొదిలి మండలంలోని కంబాలపాడు గ్రామం వద్ద గల బెల్లంకొండ ఫార్మసీ కళాశాలలో ప్రముఖ సంస్థ దివిస్ ల్యాబ్స్ శనివారం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించింది. ఈ సందర్భంగా ఇంటర్వ్యూలకు హాజరైన అభ్యర్థులతో వ్రాత, ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలో పొదిలి పరిసర ప్రాంతాల నుండి 100 మంది పైగా అభ్యర్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన ఓరియంటేషన్ ప్రోగ్రాంలో పాల్గొన్న బెల్లంకొండ విద్యాసంస్థల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివిన వారు ఇటువంటి అవకాశాలను సద్వినియోగపరుచుకోవాలన్నారు దివిస్ ల్యాబ్స్ వంటి ప్రముఖ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు పొందిన వారు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోగలరని శ్రీనివాసరావు చెప్పారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ విద్యాసంస్థల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బెల్లంకొండ విజయలక్ష్మి, డైరెక్టర్ మద్దుల శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ డాక్టర్ నారపు శెట్టి నాయుడు, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ తోట శ్రీనివాసులు, ప్రొఫెసర్ మహారాజ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ హమీదతో పాటు దివిస్ ల్యాబ్స్ ప్రతినిధులు కే.హరికృష్ణ, కే.తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం





**పెన్ పవర్, కంభం ఫిబ్రవరి 22 :** కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాల స్కిల్ హబ్‌లో శుక్రవారం నిర్వహించిన మెగా ఉద్యోగ మేళా జరిగింది. ఈ కార్యక్రమానికి గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకున్న యువతకు ఉపాధి అవకా శాలు కల్పించే దిశగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగానే ప్రభుత్వ సౌజన్యంతో నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లను యువత పూర్తిగా ఉపయో గించుకోని నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా ఉత్తమ ఉద్యోగ అవకాశాలను పొందగలరని తెలిపారు. రాబోయే రోజుల్లో శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజక వర్గంలోని యువతకు ఉపాధి కల్పనకు కృషి చేస్తామన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో 229 మంది రిజిస్ట్రర్ చేసుకోగా 131 మంది యువత ఉద్యోగ అవకాశాలను పొందారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జే.రవితేజ మండల పార్టీ అధ్యక్షులు తోట శ్రీనివాసులు పార్లమెంట్ నాయకులు కేతం శ్రీను ఆయా కంపెనీల వారు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్తబవుతున్న ప్రభలు

**(3వ పేజీ తరువాయి)** తోట పుల్లప్పతాత, గ్రామ, మండలేనేని, బైరా, చిన్నతోట, యాదవరాజుల, తోట కృష్ణమ్మ ప్రభ , బ్రహ్మం గారి గుడి బజార్ , ప్రభలు కొండకు బయలుదేరేందుకు సిద్ధమయ్యాయి. క్రమం తప్పకుండా కోటప్పకొండకు ప్రభను నిర్మించే కావూరు ప్రభ ప్రభ 78 వసంతాలను పూర్తిచేసుకుని కోలాహలంగా కొండకు బయలదేరందుకు సిద్ధమైంది. అప్పాపురం, అమీన్‌సాహెబ్‌పాలెం, గోవిందాపురం, కమ్మవారిపాలెం, యడవల్లి, మద్దిరాల గ్రామాలలో కనులపండువగా గ్రామ తిరుణాళ్ల పండుగను జరుపుకొనున్నారు. నాదెండ్ల మండలంలోని అవిశాయిపాలెం, అప్పాపురం గ్రామాలకు చెందిన భారీ విద్యుత్ ప్రభలను గ్రామస్తులు సిద్ధం చేశారు. ఉదయం 10 గంటల నుంచి ఈ ప్రభలను గ్రామస్తులు కొండకు ఊరేగింపుగా తరలించనున్నారు. అవిశాయిపాలెం ప్రభ ఈ ఏడాది 68వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటోంది.

## టెన్త్ క్లాస్ పబ్లిక్ పరీక్షలను
## విజయవంతంగా నిర్వహిస్తాం : డిఈఓ

**(3వ పేజీ తరువాయి)** పబ్లిక్ ఎగ్జామ్స్‌ని విజయవంతంగా నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పిడి రవీంద్రనాథ్ రెడ్డి, ఆర్జెడి లింగేశ్వర్ రెడ్డి, డిప్యూటీ డిఇఓ హరిప్రసాద్, రామ్ కుమార్, ఎం.అసదుల్లా ఖాన్, వెంకటసుబ్బయ్య, కావలి డివిజన్ పరిధిలోని ఎంఈఓలు హెడ్మాస్టర్లు, పాల్గొన్నారు.

### మోడల్ స్కూల్‌కి ఎంపికైన జడ్పీ బాయ్స్ హైస్కూల్



**(3వ పేజీ తరువాయి)** శిక్షణ అంగన్వాడి వర్కర్లకు ఈఆర్పీలు, కేఆర్పీలు, బాగా ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. భోజన సదుపాయాలు ఏ విధంగా కల్పిస్తున్నారు ఇంకేమైనా సమస్యలు ఉన్నాయా అని అంగన్వాడి కార్మికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి టీచర్లు తీసుకోవలసిన పలు అంశాలపై సలహాలు సూచనలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బండి గోవిందయ్య, డీఈఓ, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్, కలెక్టర్ రిప్రెజెంటేటివ్, తదితరులు పాల్గొన్నారు.

# రికార్డు ట్యాంపరింగుపై విచారణ జరిపించండి

### - రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సీసోడియాకు బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బంకా చిరంజీవి వినతి



**కార్పొరేషన్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 22 :** ఒంగోలు తహసిల్దార్ కార్యాలయంలో డీకే రిజిస్టర్లను ట్యాంపర్ చేశారనే ఫిర్యాదుపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాం ప్రకాష్ సిసోడియా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాను ఆదేశించారు. శనివారం ఒంగోలు వచ్చిన రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాం ప్రకాష్ సిసోడియాను బీసీ సంక్షేమ సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షుడు బంకా చిరంజీవి కలెక్టరేట్ లో కలిశారు. ఒంగోలు తహశీల్దార్ కార్యాలయంలో డీకే రిజిస్టర్ ట్యాంపర్ అయినట్టుగా అప్పటి తహసిల్దార్ కొండారెడ్డి చిరంజీవి ఇచ్చిన ఎండార్స్మెంటులను చిరంజీవి స్పెషల్ చీఫ్ సెక్రటరీకి అందజేశారు. తన కస్టడీలో ఉండాల్సిన రికార్డు ట్యాంపర్ అయినట్టుగా ఎండార్స్మెంట్ ఇచ్చిన తహసిల్దార్ కొండా రెడ్డి చిరంజీవి, రికార్డు ట్యాంపర్ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు. ఆఫీసులో రికార్డుల్ని దారిని పోయే వ్యక్తులు ట్యాంపర్ చేసే అవకాశం లేదన్నారు. ఇంటి దొంగలే రికార్డు ట్యాంపర్ చేయడంతో, తహసిల్దార్ కొండారెడ్డి చిరంజీవి పోలీసులకు ఫిర్యాదు చేయలేదని చిరంజీవి సిసోడియాకు ఫిర్యాదు చేశారు. అలాగే కొందరు రెవెన్యూ ఉద్యోగస్తులు ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారని, అసైన్మెంట్ భూములకు తమ కుటుంబ సభ్యుల పేరుతో తమ బంధువుల పేరుతో పట్టాలు తీసుకుంటున్నారని చిరంజీవి సిసోడియ దృష్టికి తీసుకువచ్చారు. సంతనూతలపాడు, ఒంగోలు మండలాలలో ఖరీదైన ప్రభుత్వ భూముల్లో మంజూరైన ఇళ్ళ పట్టాల జాబితాలో రెవెన్యూ ఉద్యోగుల కుటుంబ సభ్యుల పేర్లు నమోదైన వివరాలను చిరంజీవి సిసోడియాకు అందించారు. తప్పుడు పద్ధతుల్లో డీకే పట్టాలు పొందటమే కాకుండా, ఈ పట్టాలకు పొజిషన్ చూపించాలని రెవిన్యూ ఉన్నత అధికారులపై కోర్టులో వేసిన కేసులను చిరంజీవి ప్రస్తుత కలెక్టర్ తమీమ్ అన్సారియా వద్ద ధఫేధార్ గా పని చేస్తున్న పోలా శ్రీనివాసులు నిజానికి జూనియర్ అసిస్టెంట్ అని సిసోడియాకు తెలిపారు. కలెక్టర్ ధఫేధార్ గా రెవిన్యూ అధికారులను ప్రభావితం చేసేందుకు పోలా శ్రీనివాసులు ధఫేధార్ గా కొనసాగుతూ, రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్, డీకే పట్టాల కుంభకోణం ఘటనకు కేంద్ర బిందువు అయ్యాడని ఫిర్యాదు చేశారు. రెవెన్యూ ఆఫీసుల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగ యువతను కూడా మోసగిస్తున్నారని, ఈ క్రమంలో ఒంగోలు వన్ టౌన్ లో నమోదైన క్రిమినల్ కేసు ఎఫ్ఐఆర్ కాపీని చిరంజీవి స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియాకు ఇచ్చారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీగా తాను అనేక జిల్లాల్లో పర్యటించానని, తనకు ఇలాంటి అనైతికమైన నేరానికి సంబంధించిన ఫిర్యాదు అందలేదని, తక్షణమే విచారణ జరిపించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ తమీమ్ అన్సారియాను ఆదేశించారని చిరంజీవి తెలిపారు.

# రోడ్లపై చెత్త వేసిన వారికి 500 రూపాయలు జరిమా తప్పదు

- జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు కొమరోలు పట్టణంలో పర్యటించిన పంచాయతీ కార్యదర్శి డి బ్రహ్మయ్య పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది.
- ప్రజలకు తడి చెత్త ,పొడి చెత్త, ప్రమాదకరమైన చెత్త విభజనపై అవగాహన - ఇంటి పన్ను ,నీటి పన్ను ,వ్యాపార సంస్థల లైసెన్సులు తదితర వాటిని సకాలంలో చెల్లించాలి పారిశుద్ధ్యం, పరిశుభ్రతకు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి

**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 22 :** జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు కొమరోలు గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దేవరశెట్టి బ్రహ్మయ్య, గ్రామ సచివాలయాల కార్యదర్శులు జనార్ధన్ రెడ్డి, శ్రీనివాసులు తమ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులతో కలిసి శనివారం ఉదయం మధ్యాహ్నం రెండు విడతలుగా కొమరోలు పట్టణంలోని వీధులలో పర్యటించి తడి చెత్త, పొడి చెత్త, ప్రమాదకర చెత్త ఏవిధంగా విభజించాలో ప్రజలకు అవగాహన కల్పించారు. శనివారం ఉదయం 6 గంటల నుంచి దాదాపు తొమ్మిది గంటల వరకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బ్రహ్మయ్య, కొమరోలు ఒకటి రెండు గ్రామ సచివాలయాల కార్యదర్శులు జనార్దన్ రెడ్డి, శ్రీనివాసులు, గ్రామ సచివాలయాల సిబ్బంది పారిశుధ్య కార్మికులు ధరించే జర్కిన్ కోటు ధరించి వీధులలో చెత్త సేకరణ బండ్ల వెంట పర్యటించారు. ఆ సందర్భంగా వారు ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త, ప్రమాదకర చెత్త ను ఎలా విభజించాలో, సేకరించిన చెత్త ఎలా సెగ్రిగేషన్ అవుతుందో వివరించారు. తడి చెత్తకిందికి ఆహార వ్యర్థాలు, కూరగాయలు, పండ్లు, పండ్ల తొక్కలు, మాంసం, కోడిగుడ్ల పెంకులు, పువ్వులు, పాడైపోయిన ఆహార పదార్థాలు, కొబ్బరి పీచు, టీ, కాఫీ పొడి బ్యాగులు, తోట



వ్యర్థాలైన ఆకులు, కొమ్మలు ,రాలిన పువ్వులు వస్తాయని తెలిపారు, అలాగే పొడి చెత్త కిందికి ప్లాస్టిక్ ప్యాకింగ్ కవర్లు, పాలకవర్లు, కూల్ డ్రింక్ అండ్ వాటర్ బాటిల్స్, ఇతర విరిగిన ప్లాస్టిక్ వస్తువులు, పేపర్ అట్టపెట్టెలు, న్యూస్ పేపర్, కప్పులు, పేపర్ ప్లేట్లు, మెటల్, ఇనుము, అల్యూమినియం, స్టీల్ పాత్రలు, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు, సిడిలు, పాడైపోయిన టీవీలు, కంప్యూటర్లు, ఫోన్లరిమోట్లు, తోలు వస్తువులు, రబ్బరు, వస్త్రాలు, థర్మకోలు, గాజు, కర్ర, చెక్క వస్తువులు వస్తాయన్నారు. ప్రమాదకర చెత్త కిందికి వాడిన సిరంజీలు, పాత బ్యాటరీలు, వాడిన పెయింట్ డబ్బాలు, బ్రష్షులు, పాత మందులు, స్ప్రేలు, సెంటు డబ్బాలు, నెయిల్ పాలిష్, షూ పాలిష్, క్రిమి సంహారక సంహారక మందుల కాళీ డబ్బాలు, బ్యాండేజీ వస్త్రాలు తదితర వ్యర్థాలు వస్తాయని వివరించారు.

భూమిలో కలిసి కుళ్లిపోయే పదార్థాలన్నీ తడి చెత్త కిందకు వస్తాయని, భూమిలో కలిసిపోకుండా చాలా కాలం పాటు అలాగే నిల్వ ఉండే వ్యర్థాలు అన్ని కూడా పొడి చెత్త కిందికి వస్తాయని ఆయన పేర్కొన్నారు. ఇక బహిరంగ ప్రదేశాలలో, వీధి రోడ్లపై చెత్తాచెదారాన్ని వేయరాదని, ప్రతినిత్యం ఇంటింటికి వచ్చే చెత్త సేకరణ రిక్షాలు ఆటోలలో మాత్రమే చెత్తని వేయాలని వారు సూచించారు. అందుకు విరుద్ధంగా బహిరంగ ప్రదేశాలలో వీధి రోడ్లపై నిర్లక్ష్యంగా చెత్త వేసే వారికి ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం 2018 అనుసరించి 500 రూపాయల పైగా జరిమానా ఊహించవలసి వస్తుందని హెచ్చరించారు. కావున కొమ రోలు పట్టణంలోని ప్రజలు తమ ఇళ్ల పన్ను, నీటి పన్నులను సకాలం లో చెల్లించి రసీదులు పొందాలని సూచించారు.